క్లుప్తంగా

నేడు 'స్పందన'

గంపలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు పాల్గొనే కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు అందజేయవచ్చన్నారు.

ఎ.కొండూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ స్పందనలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారన్నారు. ప్రజా సమస్యలపై అర్జీలు పెట్టుకుంటే వాటిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.

రోగులకు వైద్య పరీక్షలు



తిరువూరు: ఏకొండూరు మండలం కుమ్మరికుంట్లలో ఆదివారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో దీర్ఘకాలిక రోగులు, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడినవారికి వైద్యులు కొడాలి శ్రీనివాస బహదూర్, దివ్యభారతి, లక్ష్మణరావు, శరత్ చంద్ర, రూపిణి ఉచిత వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. తిరువూరు సత్యసాయి సేవాసమితి కన్వీనర్ దామెర ప్రభాకరరావు పర్యవేక్షించారు.

ముగిసిన బోనాల వేడుక

బొర్రగూడెం(మైలవరం): మైలవరం మండలం బొర్రగూడెం గ్రామంలో తిరుపతమ్మ గోపయ్యస్వామి వార్ల దేవస్థానంలో ఫాల్గుణ పౌర్ణమి నుంచి ప్రారంభమైన నెల బోనాల వేడుకలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ నెల 7 నుంచి ప్రారంభమైన ఉత్సవాలు ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి జాజుల తిరుపతమ్మ పర్యవేక్షణలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి రోజు ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

సచివాలయ భవనం ప్రారంభం

మునుకుళ్ల(తిరువూరు): మండలంలోని మునుకుళ్ల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కే రక్షణనిధి ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో వెల్‌నెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రాల నిర్మాణం కూడా పూర్తి కావచ్చిందని, త్వరలోనే ప్రారంభిస్తామని ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి తెలిపారు. గ్రామ సర్పంచి సిరికొండ కుమారి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటకృష్ణ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ వెదురు గోపిరెడ్డి తెలిపారు.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



నరసాపురం(విస్సన్నపేట): విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని నరసాపురం సొసైటీ మాజీ అధ్యక్షుడు అల్లు గణపతిరెడ్డి అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో బాలికల గురుకుల పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు రాయనున్న పదోతరగతి విద్యార్థులకు, గురుకుల కళాశాలలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, మిఠాయిలను ఆదివారం గణపతిరెడ్డి, కాసర చెన్నారెడ్డి, తాణంకి రాంబాబులు పంపిణీ చేశారు. ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెంలోని బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, మిఠాయిలు అందజేశారు. గత సంవత్సరం మంచి ఫలితాలు సాధించినందుకు ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను సన్మానించారు.

24 బీసీ కులాలను గుర్తించాలి

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 24 బీసీ కులాలను రాజకీయ పార్టీలు గుర్తించి వారికి రాజ్యాధికారంలో వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి మండవ శ్రీనివాసగౌడ్ అన్నారు. స్థానిక మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న బీసీ భవన్‌లో ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో ఉన్న 24 బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశం శ్రీనివాసగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ 24 బీసీ కులాలను, కుల వృత్తుల వారిని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తూమాటికృష్ణమాచార్యులు, దేవరకొండ శ్రీను, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, పోలంపల్లి రాధమ్మ, చాపల వెంకటేశ్వర్లు, వేముల మల్లేశ్వరరావు, చంద్రమౌళి, తంగెళ్ల శ్రీనివాసరాజు, గోనెల పద్మావతి, మోహనరావు, పులి శ్రీనివాసరావు, సుబ్బారావు, డేవిడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం.. వైఎస్సార్ సీపీ ధ్యేయం

- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- పార్టీ పతాక ఆవిష్కరణలు
- వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు
- కేక్ కటింగ్ చేసిన నాయకులు



తిరువూరు పార్టీ కార్యాలయంలో వేడుకల్లో ఎమ్మెల్యే రక్షణనిధి



ఆగిరిపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తిరువూరు: పేద ప్రజల సంక్షేమానికే వైఎస్సార్‌సీపీ ఏర్పడిందని, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సత్ఫలితాలిస్తున్నాయని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు సామాజిక అసమానతలను తొలగించాయన్నారు. గత 4 సంవత్సరాలుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి, సంక్షేమ, అభివృద్ధి పథకాలను అడ్డుకోడానికి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీని 2024 ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. తిరువూరు ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన పాలక మండలి సభ్యుడు బాలకృష్ణ, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ పాలడుగు జోత్స్న, నాయకులు

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు

ఆగిరిపల్లి: మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభనాపురం రోడ్డులో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు, ఎంపీపీ గోళ్ల అనూష, జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, మండల ఇన్‌చార్జ్ మచ్చా హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమట శ్రీనివాసరావు, మండల మహిళా అధ్యక్షురాలు పావన జ్యోతి సుజన కుమారి, నక్కనబోయిన పండు, ఎంపీటీసీలు సాదం గోపీనాథ్, మండల సచివాలయాల కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్, వాకా సక్కేశ్వరరావు, చిన్ని రాంబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం మండలం లోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఇబ్రహీంపట్నం వైఎస్సార్ సీపీ కార్యాలయం, శక్తినగర్‌లో ఎంపీపీ పాలడుగు జోత్స్న పార్టీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ మునగాల శివారెడ్డి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లంకే దేవకుమారి, మండలపార్టీ అధ్యక్షుడు బొంతా సాంబశివరావు, సచివాలయాల కన్వీనర్ అంకమోహనరావు, దుర్గగుడి ట్రస్ట్ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, కౌన్సిలర్ నల్లమోతు లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు. కొండపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించి జెండా ఆవిష్కరించారు. భట్టరాజ కార్పొరేషన్ డైరెక్టర్ పోరంకి పద్మావతి, వార్డు కౌన్సిలర్లు గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, దయాసాగర్, నాయకులు పాల్గొన్నారు. ఏబీఎంపేట, గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాప్‌లో ఎంపీపీ పాలడుగు జోత్స్న, జెండా ఆవిష్కరించి కేక్ కట్‌చేశారు. పాలడుగు దుర్గాప్రసాద్, కోసూరు వెంకటేష్, మోటూరు సుధీర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తునికిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో



జీ కొండూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు



కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి తదితరులు

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలు మరోసారి పార్టీకి పట్టం కట్టాలన్నారు. గంపలగూడెం గాంధీ సెంటర్, రామ్మోహన్ సెంటర్లలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ కోట దాను, మండల పరిషత్ కో–ఆప్షన్ మెంబర్ కరీం, నాయకులు అల్లు కృష్ణారెడ్డి, గొర్ల రామిరెడ్డి, కోట కోటేశ్వరరావు, కొత్తగుండ్ల వంశీ, అడెపు శ్రీనివాసరావు, కోట సునీల, బండి అచ్చియ్య, గట్టిగుండె ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: పేదల సంక్షేమమే ఎజెండాగా రూపొందిన పార్టీ వైఎస్సార్ సీపీ అని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తెలిపారు. మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ తిరువతిరావు, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, మండల అధ్యక్షుడు జీ వెంకట్రావు, వైస్ ఎంపీపీ షేక్ రహీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో సర్పంచ్ జీ కోటమ్మ, చంద్రాలలో జే జ్యోతి, వెల్వడంలో సర్పంచ్ వై.నరసింహారెడ్డి, వై. రాంభూపాల్‌రెడ్డి, తోలుకోడు గ్రామంలో సర్పంచ్ ఓబులురెడ్డి దుర్గారెడ్డి, నాయకులు బుర్రి ప్రతాప్ ఉపసర్పంచ్ చంటి తదితరులు పాల్గొన్నారు. జీ కొండూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, జెడ్పీటీసీ మందా జక్రధరరావు(జక్రి), గ్రామ కన్వీనర్ వేములకొండ విష్ణు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాట్రాయి: చాట్రాయి సెంటర్‌లో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు దామెర ప్రసాదుబాబు, చెలికాని బాబ్జీ, మిద్దె బాలకృష్ణ, చల్లగుళ్ల జగన్‌మోహనరావు, ఉప్పాల శోభన్‌బాబు, చల్లగుళ్ల వెంకటేశ్వరావు, చలపతిరావు, చీకటి శ్రీనివాసరావు, రాజేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెం రామ్మోహన్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుక

రెడ్డిగూడెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు బలగాని తిరుపతిరావు అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌మల్లాది రాణీ, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్స్, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, నాయకులు మద్దిరెడ్డి జమలారెడ్డి, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, భరత్‌కుమార్‌రెడ్డి, తోటకూర రవి, రామెళ్ల బాబురావు, సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, అలవాల రవీంద్రరెడ్డి, జమలారెడ్డి, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు వీరమళ్ల సుధాకర్, మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సుధీర్, చాట్ల అదియ్య, కో–ఆప్షన్ సభ్యులు షేక్ గాలీసాహెబ్, కందుల హరిబాబు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అందరి గుండె చప్పుడు వైఎస్సార్ సీపీ



ముసునూరులో పార్టీ పతాకావిష్కరణ

ముసునూరు: మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మూల్పూరి నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం మండల వ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటాలకు, విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేసి, పూలమాలలతో నివాళులర్పించారు. పార్టీ పతాకాలను ఆవిష్కరించి, కేక్‌లు కట్ చేసి అందరికీ పంచారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, ఎంపీపీ రాపర్ల కృష్ణ కుమారి సుబ్బారావు, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ కె.రాజానాయన, సర్పంచ్‌లు కంచర్ల వాణి, ఎస్.సత్యనారాయణ, పేరం కృష్ణ, పిల్లి సత్యనారాయణ, దామోదరరావు, మోహనరావు, ప్రవీణ సుధాకర్, రంగు ధనలక్ష్మి, రాజబోయిన శ్రీదేవి, ఎంపీటీసిలు కొండా దుర్గాభవాని, చీలి లక్ష్మి , కృష్ణకుమారి, పుచ్చకాయల వెంకటేశ్వర రావు, సుధాకర్, సుందరరావు, వెంకమ్మ, ఖాలీషా మస్తాన్ వలి, సొసైటీల అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, గోపాలకృష్ణ, నాగళ్ళ వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, యనమదల రాజా, లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసిలు, సీనియర్ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చిన నేత జగన్



నూజివీడు బాపూనగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు, ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకే వైఎస్సార్ సీపీని ఏర్పాటు చేసి దానిని అధికారంలోకి తీసుకువచ్చిన పోరాట నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని బాపూనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే ప్రతాప్ అనంతరం చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సోనియాగాంధీ కుట్రతో జగన్‌మోహన్‌రెడ్డిని 16 నెలల పాటు జైల్లో పెట్టినా ఏమాత్రం తలొగ్గక అనుకున్న దానిని సాధించేందుకు ముందుకు సాగిన గొప్ప నాయకుడన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా దాదాపు 25 సంక్షేమ పథకాలను అమలు చేసి జగన్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. పట్టణంలో రూ.21.50 కోట్లతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. మైలవరం రోడ్డు నుంచి విస్సన్నపేట రోడ్డుకు బైపాస్ రోడ్డు నిర్మాణం నిమిత్తం రూ.25 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడు–ఏలూరు రోడ్డును అభివృద్ధి చేస్తున్నామన్నారు. క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యా మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ కలగర వెంకటేశ్వరరావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ, నాయకులు కోడూరు శివప్రసాద్ రెడ్డి, మలిశెట్టి బాబీ, బసవా వినయ్, కవులూరు యోగి, అచ్చి కాసులు, ఆరేపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల పరిశీలన



నందిగామ: పట్టణంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. పట్టణంలోని రామన్నపేట రోడ్డులో జరుగుతున్న విస్తరణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు రహదారుల్లో విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధుల కేటాయిస్తాం

- తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి
- తునికిపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



తునికిపాడులో వృద్ధుడితో మాట్లాడుతున్న తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి

తునికిపాడు(గంపలగూడెం): గౌడ బజార్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వడ్డెబోయిన వెంకటరమణ, ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు వేయాలని రేగళ్ల వెంకటకృష్ణ తదితరులు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధిని కోరగా సచివాలయం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ గృహాలు మంజూరు చేయాలంటూ ఆరేపల్లి సాయిబాబు, ఆరేపల్లి కృష్ణ, బొండా బుజ్జిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు అవుతాయని హామీ ఇచ్చారు. కరెంటు స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య పరిష్కారించాలని ఎస్టీ కాలనీకి చెందిన వెంకటకృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారులు తగిన చర్యలు చేపట్టేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గంపలగూడెం మండలం తునికిపాడు సచివాయలంలో మూడో రోజు ఆదివారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. గాంధీ సెంటర్లో ఆయన మాట్లాడుతూ గడచిన 45 నెలల కాలంలో తునికిపాడులో అభివృద్ధి సంక్షేమ పథకాల కింద రూ.18.88 కోట్లు ఖర్చుచేశామన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.2.50 లక్షల వరకు ప్రయోజనం చేకూరిందన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎస్టీ, బీసీ, ఎస్సీ కాలనీల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయం గ్రాంట్ రూ.20 లక్షలు కేటాయిస్తామన్నారు. మండల పరిషత్ నిధుల నుంచి పలు రహదారులలో గ్రావెల్ కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ గోగుల మూడి శ్రీలక్ష్మీ, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్, సర్పంచ్ నిడికొండ మాధవి, ఎంపీటీసీ సభ్యులు వేల్పుల విజయమ్మ, సొసైటి చైర్మన్ వేల్పుల చిన్న పిచ్చయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, చెరుకు నరసారెడ్డి, నాయకులు ఊటుకూరు రాంబాబు, బంకా బాబురావు, గొల్లమూడి వెంకన్న, శంకర్‌రెడ్డి, బాణావతు బాలకృష్ణ, నిడికొండ కృష్ణ, గూడా రాజు రామిశెట్టి రామారావు, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, ఎస్ఐ వి.సతీష్ పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మ వారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు దినంతో పాటు పలు శుభకార్యాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. భక్తులు అమ్మవారిని పాలు, పొంగళ్లతో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి రావటంతో గ్రామంలో ట్రాఫిక్ అవరోధాలు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పేకాట శిబిరంపై దాడి

ఆగిరిపల్లి: మండలంలోని వడ్లమాను శివారు కొండ ప్రాంతంలో పేకాడుతున్న 6 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నంబూరి చంటిబాబు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా రూ.1,870 నగదును స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్న ఆరుగురు వ్యక్తులను సోమవారం నూజివీడు కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ చెప్పారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ముసునూరు: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొర్లగుంట, ముసునూరు, కాట్రేనిపాడు, గోపవరం, బలివే, వలసపల్లి, చెక్కపల్లి, లోపూడి గ్రామాల్లోని అభివృద్ధి పనులకు సోమవారం జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో పాటుగా, ఎంపీ కోటగిరి శ్రీధర్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావులు హాజరవుతారని తెలిపాయి.

రైల్వే పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం



కొండపల్లి (ఇబ్రహీంపట్నం): రైల్వే పెన్షనర్స్ సమస్యలు పరిష్కారానికి కృషి చేసి వారికి అండగా ఉంటామని పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ జోనల్ జాయింట్ సెక్రటరీ ఎస్కే చాంద్‌బాషా అన్నారు. కొండపల్లిలో జరిగిన రైల్వే పెన్షనర్ల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, సెకండ్ ఫ్యామిలీ పెన్షన్ అభ్యంతరాలు పరిష్కరించి పెన్షన్ రద్దు కాకుండా కృషి చేస్తామన్నారు. ప్రముఖ వైద్యుడు అచ్యుతబాబు మాట్లాడుతూ పెన్షనర్లు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. కోస్టల్ బ్యాంక్ సమకూర్చిన జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ మహబాషా, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కొలుపులకు తరలి వచ్చిన భక్తులు

చాట్రాయి: మండలంలోని చనుబండ గ్రామంలో కురుమల ఆరాధ్య దేవుళ్లయిన బీరప్ప కామరాతి స్వామివార్ల కల్యాణ వేడుకలకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. ఆదివారం సాయంత్రం చనుబండ పెద్ద చెరువులో స్వామి వార్ల విగ్రహాలు, లింగాలను స్నానమాచరించేందుకు చెరువు దగ్గరకు తరలి వెళ్లారు. 18 సంవత్సరాల క్రితం ఈ ఉత్సవాన్ని నిర్వహించి తిరిగి ప్రారంభించడంతో వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. సోమవారం భారీ ఎత్తున స్వామివార్లకు బోనాలు సమర్పించనున్నారు.

అసాంఘిక పనుల నిరోధానికి సహకరించాలి

పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్‌మూర్తి



నూజివీడు: పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్‌మూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో ఇటీవల గంజాయి విక్రయాలు, గంజాయి సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో వాటిని నిరోధించడానికి శాంతి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులకు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్నా, సేవిస్తున్నా, గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నా వెంటనే తెలియజేయాలన్నారు. సమావేశంలో టౌన్ ఎస్ఐ కే.శివనారాయణ, కమిటీ సభ్యులు షేక్ మస్తాన్‌వలీ, కోపూరి బాలు, గుణదల రాజు, బీ.సత్యనారాయణ, షేక్ నౌషియాబేగం తదితరులు పాల్గొన్నారు.